www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – I

### పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం

### పేపర్ – I

| | | |
|---|---|---|
| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | మొత్తం మార్కులు: 40 |
| సమయం: 2 గం.15 ని. | పార్టు – A | మార్కులు: 30 |

సూచన: మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదవండి. మిగతా 2 గంటల సమయంలో జవాబులు రాయండి.

**I.** వ్యక్తీకరణ – సృజనాత్మకత (స్వీయరచన) **4 × 3 = 12**

(అ) కింది ప్రశ్నలకు అయిదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

**1.** మానధనులు ఎలా ఉంటారని మీరు అనుకుంటున్నారు?

**2.** ఆడవాళ్లనోటనే అసలైన భాష వినగలం – సమర్థిస్తూ రాయండి.

**3.** దాశరథి కృష్ణమాచార్యుల గురించి రాయండి.

**4.** పల్లెకు, నగరానికి తేడాలు తెలపండి.

(ఆ) కిందివాటిలో ప్రతిభాగం నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి. **3 × 6 = 18**

**5.** శతక పద్యాలు నిత్యజీవితంలో ఎలా ఉపయోగపడతాయి?

(లేదా)

వీరతెలంగాణ పాఠం ద్వారా మీరు గ్రహించిన విషయాలు సొంత మాటల్లో రాయండి.

**6.** భాగ్యరెడ్డి వర్మ ఆదిహిందువుల కోసం చేసిన కృషి తెలపండి.

(లేదా)

పల్లెల్లో వచ్చిన మార్పులను విశ్లేషించండి.

**7.** శ్రీరాముడు సీతను వివాహమాడిన విధానాన్ని రాయండి.

(లేదా)

శ్రీరాముడు అడవులకు వెళ్లడానికి కారణాలు విశ్లేషించండి.

www.eenadupratibha.net

సమయం: 30 ని. | పార్టు – B | మార్కులు: 10

## II. పదజాలం

(అ) కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి. $16 \times \frac{1}{2} = 8$

**8.** వివాహాల సమయంలో పోషాకులు కొంటారు.
గీత గీసిన పదానికి అర్థం రాయండి.
A) అల్మారా B) పెళ్లి బట్టలు
C) కారు D) వంట సామాన్లు

**9.** వృద్ధులకు అండగా నిలవాలి.
**అండ** అనే పదానికి అర్థం రాయండి.
A) తోడు B) కర్ర C) అమ్మ D) నీడ

**10.** కృపాణం అనే పదానికి అర్థం
A) విల్లు B) కత్తి C) గొడ్డలి D) తుపాకి

**11.** సౌజన్యమును అందరూ కలిగి ఉండాలి. సౌజన్యానికి అర్థం-
A) అందం B) మాటకారితనం C) మంచితనం D) ధైర్యం

**12.** ఇల్లు, గృహం – అనే పదాలకు సరిపోయే పర్యాయపదం గుర్తించండి.
A) సంసారం B) సదనం C) వాకిలి D) సంత

**13.** జలధి – పదానికి పర్యాయ పదాలు గుర్తించండి.
A) పద్మం, కమలం B) వార్ధి, సముద్రం
C) మనసు, హృదయం D) జన్మ, పుట్టుక

**14.** వాంఛ – పదానికి పర్యాయ పదాలు రాయండి.
A) కోరిక, ఆసక్తి B) ఇష్టం, నష్టం
C) పాలు, అమృతం D) మొత్తం, అంతా

**15.** దేహం – పదానికి సరిపోయే పర్యాయ పదాలు రాయండి.
A) మోహం, దాహం B) పెయ్యి, శరీరం
C) మేను, ఆరాటం D) పోరాటం, ఆరాటం

**16.** కులము – పదానికి నానార్థాలు గుర్తించండి.
A) వంశం, జాతి B) శరీరం, బంగారం
C) వంశం, వశం D) జాతి, సంపెంగ

**17.** కవి – అనే పదానికి నానార్థాలు గుర్తించండి.
A) పండితుడు, చంద్రుడు B) శుక్రుడు, ఇంద్రుడు
C) శుక్రుడు, యక్షుడు D) పండితుడు, శుక్రుడు

**18.** తెలుగు భాష గొప్పది – భాష అనే పదానికి వికృతి గుర్తించండి.
A) భాష్ B) బస C) బాస D) భాస

**19.** సంద్రం – పదానికి ప్రకృతి రూపం

A) సంద్రము B) సముద్రం C) సంచారము D) సంరంభం

**20.** కాళోజీ కైత ఆకట్టుకుంటుంది. కైత – పదానికి ప్రకృతి

A) కథ B) కవి C) కవిత D) కవిత్వం

**21.** విద్యకు వికృతి రూపం

A) విద్ B) విదె C) విద్దె D) విద్దియ

**22.** నీరజభవుడు – వ్యుత్పత్త్యర్థం

A) కలం నుంచి పుట్టినవాడు B) కమలం నుంచి పుట్టినవాడు

C) జలం నుంచి పుట్టినవాడు D) చేతుల నుంచి పుట్టినవాడు

**23.** భాషింపబడునది అనేది కిందివాటిలో ఏ పదానికి వ్యుత్పత్త్యర్థం

A) భాష B) ఘోష C) ఆశ D) భాష్

**(ఆ) కింది పదాలను సొంత వాక్యాల్లో ప్రయోగించండి.** **2 × 1 = 2**

**24.** పసందు

**25.** యాది చేసుకోను

**పార్టు – B సమాధానాలు**

8-B; 9-A; 10-B; 11-C; 12-B; 13-B; 14-A; 15-B; 16-A; 17-D; 18-C; 19-B; 20-C; 21-C; 22-B; 23-A;

24. కాళోజీ కవితలు పసందుగా ఉంటాయి

25. మా స్నేహితుడు, నేను చిన్నప్పటి విషయాలు యాది చేసుకున్నాం.

**రచయిత: జి. అంజాగౌడ్**

www.eenadupratibha.net